గట్టు కృష్ణమూర్తికి ఇండియన్ ఐకార్డ్ అవార్డు

మంథని, జూలై 19: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తి ఇండియన్ ఐ కార్డ్ అవార్డును రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా చేతుల మీదుగా అందుకున్నారు. అంతర్జాతీయ ఫాదర్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈ అవార్డును కృష్ణమూర్తి తీసుకున్నారు. మంథని పట్టణంలో గట్టు కృష్ణమూర్తి 600 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టడంతో అవార్డు ప్రదానం చేసి, సన్మానించారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్

మాట్లాడుతున్న నాబార్డ్ ఏజీఎం జయప్రకాశ్

మంథని, జూలై 19: మంథనిలో నాబార్డు ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయప్రకాశ్ మాట్లాడుతూ.. నాబార్డ్ ద్వారా తెలంగాణలో ట్రైబల్ డెవలప్‌మెంట్ ఫండ్, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఎస్ఎస్‌జీ మహిళల కోసం ఎంఈడీపీ , ఎల్ఈడీపీతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీటి నుంచి మహిళలకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ లింకేజీని అందిస్తారని చెప్పారు. ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ నాబార్డ్ ద్వారా సబ్సిడీ స్కీమ్స్‌తో పాటు లోన్ గ్రాంట్లను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మ, వెలుగు రేఖ రూరల్ డెవలప్‌మెంట్ సీఈవో రజిత, జన వికాస్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ సీఈవో పెండ్లి సంపత్‌కుమార్, ప్రతినిధి పెసరి రాజు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కమాన్‌పూర్, జూలై 19: సిద్దిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లి గ్రామానికి చెందిన బిల్ల భూమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు, సుందరమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బోనాల వెంకటస్వామి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ జంగపెల్లి లక్ష్మణ్, బిల్ల కుమార్, తోడేటి కనకయ్య, బిల్ల హరీశ్, చందు, ఎలబోయిన రామ్మూర్తి ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మంథని, జూలై 19: వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సిరిపురం గిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నష్ట నివారణ చర్యల్లో భాగంగా తహసీల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి విపత్తులకు సంబంధించిన సమాచారం, సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్ 9949818694లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

రామగిరి, జూలై 19: బేగంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత నోట్‌బుక్స్ బుధవారం సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మోసం శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ కట్ట శ్రీనివాస్ ఉన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

పాలకుర్తి, జూలై 19: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం యూనియన్ అధ్యక్షుడు, కన్నాల సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని కన్నాల, రాణాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం పాలకుర్తి ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, అధికార ప్రతినిధి ముల్కల కొమురయ్య చేసిన ఆరోపణలు ఖండించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఇటిక్యాల శ్రీకాంత్, పుప్పాల దయానంద్, కాదాసి తిరుపతి, ఎండీ ఫయాజ్, నగునూరి రమేశ్, తెల్ల కనకయ్య, సమ్మయ్య నాయక్, అంజి నాయక్, కదీర్, బూర్ల కిషన్, వంశీ పాల్గొన్నారు.

కరెంటు కష్టాలు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

ముత్తారంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎంపీపీ జక్కుల ముత్తయ్య
- ముత్తారం రైతు వేదికలో రైతులతో సమావేశం

మంథని రూరల్(ముత్తారం), జూలై 19: రైతుల కరెంట్ కష్టాలు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పేర్కొన్నారు. బుధవారం ముత్తారం రైతు వేదికలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే కరెంటు వైర్లపై బట్టలు ఆరేసుకోవాలన్న సమైక్యాంధ్ర ప్రాంతం వాళ్లు, నేడు తెలంగాణ కరెంటు పై నోరు మెదపకుండా కితాబు ఇచ్చారన్నారు. తెలంగాణలో ఉంటూ తెలంగాణ రైతులకు సంబంధించిన విషయాల్లో విషం చిమ్ముతున్న కాంగ్రెస్ స్టేట్ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యవహారం చూస్తుంటే ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు కష్టాలు తప్పవనే విషయం స్పష్టమవుతున్నదని చెప్పారు. ఇలాంటి నీచ పార్టీలు, నాయకులకు గెలిపించుకుంటే భవిష్యత్తు అంతా అంధకారమవుతుందని తెలిపారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటున్న సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నూనె కుమార్ పాల్గొన్నారు.

మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని, జూలై 19: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బుధవారం ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నప్పటికీ గొడుగుపట్టుకుని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించారు.పట్టణంలోని మర్రివాడలో పారిశుధ్య పనులు, బొక్కలవాగులోని పెద్ద మోరిని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలకుఇబ్బంది లేకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సైతం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కమిషనర్ శారద, సిబ్బంది, నాయకులు ఉన్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి..

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సూచించారు. మంథనిలోని రాజాగృహలో బుధవారం ఆమె మాట్లాడుతూ.. మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరి, బొక్కలవాగు పరిసరాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాను, కౌన్సిలర్లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా తమను సంప్రదించాలని సూచించారు. ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరూ నివసించవద్దన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న పుట్ట శైలజ

కట్టమైసమ్మకు పూజలు

పట్టణంలోని బోయినిపేటలో కట్టమైసమ్మ, వేల్పమ్మకు మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు. బోయినిపేటలోని దుబ్బగూడెంకు చెందిన మహిళలు, ప్రజలతో కలిసి కట్ట మైసమ్మ, వేల్పమ్మ వద్ద పూజలు నిర్వహించారు.

ఎడతెరిపిలేని వర్షం

మంథని, జూలై 9: మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ఆయా మండలాల్లోని చెరువులు, కుంటలు జలకళ సంతరించుకోగా, పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరుతున్నది. మంగళవారం ఉదయం 8.30 నుంచి బుధవారం ఉదయం 8.30 గంటల వరకు మంథని డివిజన్‌లో 45.0 ఎంఎం వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మంథనిలో 14.8 ఎంఎం, అత్యల్పంగా కమాన్‌పూర్‌లో 8.2 ఎంఎం వర్షపాతం నమోదైంది. ముత్తారంలో 13.6 ఎంఎం, రామగిరిలో 8.4 ఎంఎం వర్షపాతం నమోదైంది.

ఓదెల: కొలనూర్‌లో స్కూల్‌కు వెళ్తున్న చిన్నారులు

ఓదెలలో..

ఓదెల, జూలై 19: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో చెరువులు, కుంటలు మత్తడులు దూకుతున్నాయి. వర్షంలో రైతులు వరి నాట్లు వేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్షంలో గొడుగులు పట్టుకుని స్కూళ్లకు వెళ్లారు.

డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 19: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 8 ఖాళీల్లో తెలుగు 2, పొలిటికల్ సైన్స్ 1, కామర్స్ 2, కంప్యూటర్ 3 చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22 లోపు దరఖాస్తులు అందజేయ్యాలని సూచించారు. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు జరుగనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 6305722857 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దరఖాస్తుల ఆహ్వానం..

పెద్దపల్లి కమాన్, జూలై 19 : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల్లో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్‌బోర్డు నోడల్ అధికారి డీ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగం నుంచి హిందీ-1, ఆంగ్ల-4, గణిత శాస్త్రం-6, వృక్షశాస్త్రం-6, జంతు శాస్త్రం-5, భౌతికశాస్త్రం-4, రసాయనశాస్త్రం-2, అర్థశాస్త్రం-3, అర్థశాస్త్రం (ఉర్దూ)-2, రాజనీతిశాస్త్ర -1, రాజనీతిశాస్త్రం (ఉర్దూ)2, వృత్తి విద్యా విభాగం నుంచి టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్-1, ఆఫీస్ అసిస్టెంట్‌షిప్ (ఏవో) టైప్, షార్ట్ హ్యాండ్-2, కంప్యూటర్ సైన్స్-1, ఎలక్ట్రికల్ టెక్నిషియన్-1, మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్-1 ఖాళీలు ఉన్నట్లు వివరించారు. అభ్యర్థులు సంబంధిత పోస్టు గ్రాడ్యుయేషన్ సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఈ నెల 24 సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులను పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన దాసరి రాయలింగు

యైటింక్లయిన్ కాలనీ, జూలై 19 : పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజామిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ ప్రియాంకను కమాన్‌పూర్ మండల మార్కెట్ చైర్మన్ దాసరి రాయలింగు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌గా పని చేసి టీఎస్ పుడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వెళ్తున్న సర్వే సంగీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌ను కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాత సామగ్రి టెండర్‌కు ఆహ్వానం

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 19: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖానలోని పాత ఎక్విప్‌మెంట్స్, ఫర్నిచర్, ఇన్‌స్ట్రుమెంట్స్ స్క్రాప్ అమ్మకం కోసం ఓపెన్ టెండర్‌ను నిర్వహిస్తున్నట్లు దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు సీల్డ్, ఓపెన్ టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9849440773 , దవాఖాన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఆయుర్వేదంతో రోగాలు దూరం

గోదావరిఖని, జూలై 19: ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఆయుర్వేద వైద్య నిపుణుడు డా.విశ్వనాథ మహర్షి పేర్కొన్నారు. బుధవారం ఆర్‌సీవోఏ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన మాతా రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాళ్లు, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా తదితర వ్యాధులు ఆయుర్వేదంతో నయమవుతాయని వైద్యులు తెలిపారు. ప్రతి నెలా నిర్వహించే ఈ శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఎలిగేడు, జూలై 19: మండల కేంద్రానికి చెందిన గుర్రం విష్ణుప్రసాద్‌గౌడ్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫోన్‌ను ఇతరులు దొంగిలించినా సీఈఐఆర్ ద్వారా ఆచూకీ తెలుసుకుని స్వాధీనం చేసుకుంటామన్నారు. విష్ణు ప్రసాద్ ఫోన్ పోయిందని తమకు ఫిర్యాదు చేసిన 4 రోజుల్లోనే తిరిగి దానిని స్వాధీనం చేసుకుని బాధితుడికి అందజేశామని చెప్పారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఎలిగేడు, జూలై 19: ఎలిగేడులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువకుడు కవ్వంపెల్లి సురేశ్ కుటుంబానికి బుధవారం కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్ పంపిన 50 కిలోల బియ్యాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు బుధవారం అందజేశారు. ఇక్కడ జీపీ వార్డు సభ్యుడు కవ్వంపెలి చంద్రయ్య, నాయకులు కవ్వంపెల్లి కొండయ్య, బత్తిని మహేశ్, బండవరం నాగేంద్ర, ఏగోలపు నాగరాజు, కనుకుంట్ల రాజు, కవ్వంపెల్లి అంజయ్య, రాజు ఉన్నారు.

బియ్యం అందజేస్తున్న బింగిరాజు తదితరులు